# జీనియస్ ఉన్నత పాఠశాల - భువనగిరి
## లిఖిత - పరీక్ష

విషయం - తెలుగు   తరగతి - 6వ   మార్కులు - 10   తేది: 23/1/22.

I. క్రింది గద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 మార్కులు

అంబేద్కర్ తల్లిదండ్రులు భీమాబాయి, రాంజీసక్‌పాల్. వీరిది మహారాష్ట్రలోని రత్నగిరిజిల్లా. రాంజీసక్‌పాల్ మధ్యప్రదేశ్‌లో ఉద్యోగం చేశాడు. అక్కడే 'మౌ' అనే గ్రామంలో పద్నాలుగవ సంతానంగా అంబేద్కర్ జన్మించాడు. అంబేద్కర్ చిన్నప్పటినుండి పఠనాభిలాషి. ఆలోచనాపరుడు. ఎవరేమన్నా ఎదురించే ధైర్యసాహసాలు గలవాడు. అనేక అవమానాలెదుర్కొంటూనే 1907లో మెట్రిక్యులేషన్ పూర్తిచేశాడు. ఆ సందర్భంగా జరిగిన సన్మానసభకు ప్రముఖ మరాఠీ రచయిత కేలూస్కర్ హాజరై 'గౌతమబుద్ధుని జీవిత చరిత్ర'ను బహుమతిగా ఇచ్చి అంబేద్కర్‌ను ఉన్నత విద్య చదివేందుకు ప్రోత్సహించాడు. ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని బోధించిన బౌద్ధంనుండే స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువైన మాటల్ని గ్రహించానని అంబేద్కర్ ప్రకటించాడు. ఈ అంశాలు ప్రతిఒక్కరికీ లభించిననాడే సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షించాడు. పుస్తకపఠనాన్ని అమితంగా ఇష్టపడే అంబేద్కర్ ఇంగ్లాండ్‌లో చదువుకునే రోజుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద గ్రంథాలయమైన లండన్ లైబ్రరీలోని గ్రంథాలెన్నింటినో చదివాడు. ఈ గ్రంథాలన్నీ చదివినవారు ప్రపంచంలో ముగ్గురే! ఆ ముగ్గురిలో ఒకరు అంబేద్కర్ కావడం దేశానికే గర్వకారణం.

1) అంబేద్కర్ ఎక్కడ జన్మించాడు?
2) ఆయన తల్లిదండ్రులెవరు?
3) అంబేద్కర్ మెట్రిక్యులేషన్ ఎప్పుడు పూర్తి చేశాడు?
4) కేలూస్కర్ అంబేద్కర్‌కు బహుమతిగా ఇచ్చిన పుస్తకం ఏది?
5) అంబేద్కర్ బౌద్ధం నుండి ఏమి గ్రహించాడు?

II. క్రింది గద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 మార్కులు

పల్లెల్లో ఆటపాటలు విభిన్నంగా ఉండేవి. గోటీలు, చిర్రగోనె, కబడ్డి, గుడ్డిరాజు, ఓమనగుంటలు, గచ్చకాయలు, తొక్కుడుబిళ్ళ, పరమపదసోపానపటం, పచ్చీసు, అష్టాచెమ్మ, మట్టికుప్పలు, రేసు, కాశెపుల్ల, దాల్డడి దస్సన్నపాడి వంటి ఆటలతో శారీరక దృఢత్వమే కాదు మానసిక ఎదుగుదల ఉండేది. కలిసి ఆడటం వలన స్నేహం బలపడేది. జీవితంలో పోటీతత్త్వం పెరిగేది. బతుకమ్మ, కోలాటం, జాజిరి, అలావా, చప్పట్లు వంటి ఆటల్లో పాటలు కూడా ఉండేవి. పాటను ఆటను కలిపి లయబద్ధంగా ఆడి పాడటంలో సంగీతం, సాహిత్యాల్లో ప్రవేశం లభించేది. గ్రహణశక్తి పెరిగేది. పాటల ద్వారా మంచి విషయాలు, చరిత్ర తెలిసేది. ఆలోచనా పరిధి విస్తరించేది. తరం నుంచి తరానికి ఆచార వ్యవహారాలు తెలిసేవి. భాషాపరిజ్ఞానం అలవడేది.

1) పల్లెల్లో ఆడే నాలుగు ఆటల పేర్లు రాయండి?
2) కలిసి ఆడటం వలన బలపడేది ఏది?
3) ఆటల్లో పాటలు ఉన్నవేవి?
4) పాటల ద్వారా ఏమి తెలుస్తుంది?
5) ఆటలలో శారీరక దృఢత్వంతో పాటు ఏమి ఉంటుంది?